

శృంగార వల్లభ స్వామికి రూ.21.86 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయ హుండీలను సోమవారం లెక్కించగా రూ 21,86,892 ఆదాయం సమ కూరుందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. 62 రోజులకు సంబంధించి హుండీలను దేవదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కాకినాడ ఎంఎస్‌ఎన్ చార్టీస్ అసిస్టెంట్ కమిషనర్ పి బాబురావు పర్యవేక్షణలో ఆలయ హుండీలను తెరిచి ఆదాయం లెక్కించారన్నారు. ఇందులో కానుకల సమర్పణ హుండీల ద్వారా రూ 17,50,352 ఆదాయం సమకూరగా అన్నదానం హుండీల ద్వారా రూ 4,36,540 ఆదాయం సమకూరిందన్నారు. లెక్కింపులో ఆలయ అర్చకులు, సిబ్బంది, దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామి ఆలయానికి పిఠాపురానికి ఊటా రాము కుటుంబ సభ్యులు సౌండ్ సిస్టం పరికరాలు సోమవారం ఇఒ పులి నారాయణమూర్తికి అందజేశారు.



104 వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా

104తో నాణ్యమైన వైద్య సేవలు

-జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ విధానం విజయవంతంగా అమలు : మంత్రి రాజా

ప్రజాశక్తి - కాకినాడ

104 వాహనాలతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయనిరాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. సోమవారం కాకినాడ ఆర్ఎంసీ వద్ద 15 సంచార వైద్య సేవల 104 వాహనాలను మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపి వంగా గీత, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. మంత్రి రాజా మాట్లాడుతూ 104 వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని గత మూడే ళ్లలో 11 లక్షల మందికి పైగా ఈ వాహనాల ద్వారా సేవలు అందినట్లు తెలిపారు. మరో 15 వాహనాలు కొత్తగా అందుబాటులోకి రావడం వల్ల ఈ సేవలు మరింత విస్తతం కానున్నా యని వివరించారు. ప్రతి హెల్త్ క్లినిక్ పరిధిలో నెలకు రెండుసార్లు ప్రజలకు 104 సేవలు అందు బాటులో ఉంటాయని తెలిపారు. ఎంపీ గీత మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు సైతం ఆరోగ్యసేవలు అందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుతున్నట్లు వెల్లడించారు. 108, 104 వాహనాల సంఖ్యను పెంచడంతో మరింత మందికి వైద్య సేవలను చేరువచేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని వ్యాధులను చేర్చ డంతో పాటు ఈ పథకం ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందేలా చూస్తున్నట్లు వెల్లడించారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్ కృతికా శుక్లా

కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 104 వాహనాలు 20 ఉన్నాయని ఇవి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని కొత్తగా మరో 15 వాహనాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రత్యేకంగా శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి నెలా లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ 104 వాహనాలను ఫ్యామిలీ డాక్టర్ విధానంతో అనుసంధానించి జిల్లాలో విజయవంతంగా ఈ విధానాన్ని అమలుచేస్తున్నట్లు వివరించారు. 104 వాహనాల ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవకాశ ముందని ఈ వాహనాల్లో 75 రకాల మందులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. బీపీ, మధుమేహం, వివిధ ఇతర అనారోగ్య సమస్యలు బారినపడిన వారికి ఈ సేవలు అందుతున్నాయని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్.రమేష్, డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి. డిప్యూటీ డిఎంహెచ్ఒ (పెద్దాపురం) డాక్టర్ సరిత, డెమో పసాద్‌రాజు, 108, 104 జిల్లా మేనేజర్లు సీహెచ్ అవినాశ్, కె.వీరబాబు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది హాజరయ్యారు.

కానరాని క్రీడా వికాసం

- క్రీడాకారులకు ప్రోత్సాహం కరవు
- నిలిచిన ఇండోర్ స్టేడియాల నిర్మాణ పనులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉద్దేశించి తీసుకొచ్చిన క్రీడా వికాస పథకం పూర్తిగా నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకంలో భాగంగా చేపట్టిన ఇండోర్ స్టేడియాల నిర్మాణ పనులు ఇప్పుడు నిధుల లేమితో పలుచోట్ల అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పెద్దాపురం, జగ్గంపేట, లంపకలోవ, పిఠాపురం, మండపేట, ద్రాక్షారామం, సీతానగరం, రాజమహేంద్ర వరంలో మూడు చోట్ల 2018లో ఒక్కో స్టేడియానికి రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఇండోర్ స్టేడియంల నిర్మాణ పనులు ప్రారంభించారు. షటిల్, బ్యాట్మెంటన్, కరాటే, టైక్వాండో, జూడో, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలను ఈ స్టేడియంలలో సాధన చేసుకునేందుకు వీలుగా, ముఖ్యంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీటిని నిర్మించ తలపెట్టారు. అయితే పెద్దాపురం, జగ్గంపేట, మండపేట, సీతా నగరంలలో 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. పిఠాపురంలో 70 శాతం వరకు పనులు పూర్తయి రెండేళ్ల కావస్తోంది. లంపకలోవ, రాజమండ్రిలలో పనులు నేటికీ మొదలు కాలేదు. ద్రాక్షారామలో 2020లోనే స్టేడియం పూర్త యినప్పటికీ నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. కరోనా ఇతర కారణాలతో ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. ఇక్కడ సక్రమంగా నిర్వహణ లేకపోవడంతో స్టేఇయం ప్రస్తుతం దుమ్ము, ధూళితో దర్శనమిస్తోంది. ఐదేళ్ల క్రితం 10 చోట్ల ప్రారంభించిన ఈ ఈ పనులు నేటికీ పూర్తి చేయకపోవడంతో క్రీడాకారులంతా తీవ్ర నిరుత్సా హానికి గురవుతున్నారు. రోడ్డు, భవనాల శాఖ పర్యవేక్షణలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిధులతో స్టేడియంల నిర్మాణం జరగడంతో ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్లకు సకా లంలో బిల్లులు అందడం లేదు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినా బిల్లులు అందని పరిస్థితుల్లో సర్కారు తీరుపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.. క్రీడా సంబరాల పేరుతో వైసిపి ప్రభుత్వం రూ.కోట్లలో సొమ్ములు ఖర్చు చేస్తున్నా ఛాంపియన్లను తీర్చిదిద్దే స్టేడియం నిర్మాణాలపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమని పలువురు క్రీడాకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• స్టేడియంల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇండోర్ స్టేడియంల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలి. వైసిపి ప్రభుత్వం చొరవ తీసుకుని క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలి.

లక్ష్మణరావు, కరాటే కోచ్, పిఠాపురం



పిఠాపురంలో అసంపూర్తిగా నిలిచిపోయిన స్టేడియం నిర్మాణం

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- ప్రజ్ఞా వికాసం సభలో పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి

ప్రజాశక్తి - జగ్గంపేట

రాష్ట్రవ్యాప్తంగా నాడు-నేడు నిధులతో పాఠశాలలకు రంగులు వేస్తూ అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న వైసిపి ప్రభుత్వం అదే పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేసి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ప్రభత్వాని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎస్.ఎఫ్.ఐ, యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల 10వ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పేరిట నిర్వహించిన పరీక్షలో విజేతలకు బహుమతీ ప్రదా నోత్సవ సభ సోమవారం జగ్గంపేట స్వామి వివేకానంద విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించారు. ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి..రాజా అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంఎల్‌ఎసి సాబ్జీ మాట్లాడారు. అందరికీ విద్యతోనే సమ సమాజం సాధమవుతుందని, పదవ తరగతి అనేది విద్యార్థి దశలో తొలిమెట్టని ఈ పరీక్షల్లో విద్యార్థుల విజయం సాధించాలని ఆయన ఆకాక్షించారు. దేశవ్యాప్తంగా 30 సంవత్సరాలు లోపున్న యువత నేడు నిరుద్యోగులుగా ఉండిపోయారని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేసి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే యువత దేశ అభివృద్ధికి ఉపయోగపడతారని అన్నారు. అధ్యయనం- పోరాటం నినాదంతో విద్యార్థుల సమస్యలపై పోరాడటమే కాకుండా విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీసి, పరీక్షలపై భయాన్ని పోగొడుతూ ఎన్నో పోటీ పరీక్షలు నిర్వహిస్తూ అందులో భాగంగా టెన్త్ విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ కమిటీలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. దినేష్‌కుమార్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.వి.వి సత్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక జిల్లా సహ కార్యదర్శి జె. రవివర్మ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సాయిరాం శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శ్రీ స్వామి వివేకానంద ప్రిన్సిపల్ రాజారావు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రజ్ఞ పరీక్షల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ఈ పోటీలలో జగ్గంపేట మండలం ప్రథమ బహుమతి రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థిని ఎస్.దుర్గాశివాని, ద్వితీయ బహుమతి సాహితి పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఇమాన్యుల్, తతీయ బహుమతి చైతన్య స్కూల్ విద్యార్థిని వైష్ణవి అందుకున్నారు. పాఠశాల వారీగా ప్రథమ బహుమతులను జగ్గంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బి. జయంతి, భాస్కర్ స్కూల్ విద్యార్థి రాజారెడ్డి భాస్కర్, మల్లిశాల ప్రభత్వు పాఠశాల విద్యార్థి ఎం.మహేష్, స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థిని బి.మనోజ్ఞ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థిని టి. విమల దక్కించుకున్నారు.

పోలీస్ స్పందనకు 54 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ స్పందనకు 54 అర్జీలు వచ్చాయని ఎస్‌పి ఎం రవీంద్రనాథ్ బాబు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి, సంబంధిత పోలీస్ అధికారులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందనకు వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సకాలంలో పరిష్కారం అయ్యేలా చూడాల న్నారు. కార్యక్రమం అనంతరం అర్జిదారులకు భోజన ఏర్పాట్లుచేశారు.. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి శ్రీనివాస్, డిఎస్‌పిలు అంబికా ప్రసాద్, మురళీకృష్ణారెడ్డి, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ కార్యదర్శి ఎం. ఏసుబాబు ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఎసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు పాల

అల్లిపూడిలో మూడు బోర్ల నిర్మాణం

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని అల్లిపూడి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మూడు బోర్లను నిర్మిస్తున్నట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి అగ్రహారపు వెంకటరమణ అన్నారు. జనాభా ప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండడంవల్ల ఎస్‌సి కాలనీ-2లో ఒకటి, బిసి కాలనీలో రెండు బోర్ల నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు.

మహిళా సంక్షేమానికి 'ఆసరా'



కాకినాడలో ఆసరా చెక్కుల పంపిణీ సభలో మాట్లాడుతున్న ఎంపి గీత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్


మహిళల అభివద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి వైసిపి ప్రభుత్వాశయమని ఎంపి వంగా గీత అన్నారు. స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చార్టీస్ సమీపంలోని పైడా గ్రౌండ్స్‌లో సోమవారం కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రూ..25.32 కోట్ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూడవ విడత రుణమాఫీ మొత్తాన్ని విడుదల చేసిన సీఎం జగన్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా మూడు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా ద్వారా రుణమాఫీ చేసి మాట నిలుపుకున్నారన్నారు. అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా మూడు విడతల్లో ఇప్పటి వరకు రూ.75.23 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కాకినాడ అర్బన్ పరిధిలో మూడవ విడత 3,595 స్వయం సహాయక సంఘాలకు గాను 36,751 మంది లబ్ధి పొందుతున్నారన్నారు. తీసుకున్నరుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాలను అభివృద్ధి చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, టిపిఆర్ఒ మానే కష్ణమోహన్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు మీసాల శ్రీదేవి, బొర్రా రమణ, కామాడి సీత, ఎంజీకే కిషోర్, నందం,కొప్పనాతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో మహిళల స్వావలంబన

పెదపూడి : ఆసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పెదపూడి మండలం రామేశ్వరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇతర ప్రజ ాప్రతినిధులతో కలిసి కలెక్టర్ కృతికా శుక్లా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఆరు నెలల క్రితం యూ. కొత్తపల్లిలో స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన చేయూత మహిళా మార్టు మహిళలు వివిధ సంక్షేమ పథకాల్లో వచ్చిన లబ్ధిని పెట్టుబడిగా పెట్టి మంచి లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సామర్లకోట, తొండంగి, కిర్లంపూడిలో మహిళా మార్టులను ఏర్పాటు చేశా మన్నారు. మరో రెండు నెలల్లో పెదపూడి మండలంలో కూడా ఒక మహిళా మార్టు నెలకొల్పేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సామర్లకోటలో ఇటీవల ప్రారంభించిన వస్త్ర తయారీ యూనిట్‌ను మహిళలందరూ సందర్శించాలన్నారు. అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనోహనరెడ్డి అన్ని వర్గాల మహిళలకు చేయూత వంటి పథకాలను అమలు చేశారని, రైతులకు అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు. రామేశ్వరం గ్రామంలో సుమారుగా రూ.7 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించినట్టు తెలిపారు. అనంతరం పెదపూడి మండలానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా మూడో విడతగా 1,438 సంఘాలకు రూ. 14.69 కోట్ల మెగా చెక్కును కలెక్టర్, ఎంఎల్‌ఎ, ఇతర ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. రామేశ్వరం గ్రామంలో ఆసరా ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన రంగవల్లుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పెదపూడి మండలం ఎంపిపి కేతా తులసీ, జడ్‌పిటిసి సభ్యురాలు అడపా వెంకటలక్ష్మి, అనపర్తి ఎఎంసీ ఛైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ కె. శ్రీరమణి, గ్రామ సర్పంచ్ కుటికలపూడి చిన్న, ఎంపిడిఒ పి.విజయ్‌భాస్కర్, తహశీల్దార్ టి.సుభాష్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండల కార్యాలయం వద్ద సోమవారం ఎంపిపి చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొని మహిళా సంఘాలకు ఆసరా చెక్కు అందజేశారు. గత మూడు సంవత్సరాల నుంచి మూడు విడ తలుగా డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూరేలా చేస్తున్నారని అదేవిధంగా ఈ సంవత్సరం రూ.8 కోట్ల 75 లక్షల మండలంలో లబ్ధిదారులకు చేకూరే విధంగా ఆయన బటన్ నొక్కి వారి వారి ఎకౌంట్లకు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు వైస్ ఎంపీపీ కుంచే రాజా, మండల పార్టీ అధ్యక్షులు కందులు చిట్టిబాబు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బాబు ఎంపిడిఒ బిఎస్‌కె. రామ్ ఎంపిఎం సన్యాసిరావు, ఆయా గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసిలు పాల్గొన్నారు



పెదపూడిలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎంఎల్ఎ సూర్యానారాయణరెడ్డి



గండేపల్లిలో చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు, ప్రజాప్రతినిధులు



సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

పేదల సంక్షేమానికే పథకాల అమలు

ప్రజాశక్తి - కాజులూరు

పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రజలకు వివరించారు. సోమవారం మండలంలోని ఒంటితాడి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి వేణుగోపాలకష్ణ గడపగడపకు వెళ్లి పేదల సంక్షేమం లక్ష్యంగా గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ సేవలు, పథకాలు ఇళ్లవద్దే అందుతున్నాయన్నారు. రైతులకు విత్తు నాటిన నాటి నుంచి విక్రయం వరకు ప్రతీ దశలోను సేవలందిస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. మంత్రి వెంట ఎంపిటిసి డి.భీమేశ్వరరావు, సర్పంచ్ బ్రహ్మాజీ, తహసీల్దార్ సత్య నారాయణ, ఎంపిడిఒ ఇందిరాదేవి, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




విజేతలతో ఎస్ఎఫ్ఐ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజ్ఞ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏలేశ్వరం మండల విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి సోమ వారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాడడంతోపాటు వారి ఉన్నతికి కషి చేస్తోందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి రాజా, జిల్లా సహాయ కార్యదర్శి జి దినేష్, యుటిఎఫ్ నాయకులు గణపతి రావు మోహన్ సాయి విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దండి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ఆసరాగా తీసుకుని ఆయా గ్రామాలను స్వచ్ఛ పరిశు భ్రత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కాకినాడ డిఎల్‌డిఒ పాఠంశెట్టి నారాయణమూర్తి పిలుపు నిచ్చారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల పంచాయితీల సర్పంచ్‌లకు, సిబ్బందికి ఇస్తున్న 4వ బ్యాచ్ శిక్షణా తరగతుల్లో సోమవారం డిఎల్‌డిఒ నారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ తడిచెత్త పొడి చెత్తను వేరుగా వేరుగా సేకరించి విభజించి కంపోస్టు తయారీపై దృష్టిపెట్టాల న్నారు. కార్యక్రమానికి సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీలలిత అధ్యక్షత వహించారు. కిర్లంపూడి మండలం తామరాడ, సోమవరం, బూరుగుపూడి, శృంగరాయునిపాలెం, సోమరాయునిపేట గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, కార్యదర్శులు,పంచాయితీల సిబ్బంది, క్లాప్ మిత్రలు శిక్షణకు హాజరైనారు. కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిడిఒ బి సతీష్‌బాబు, ఇవోపిఆర్డీ పి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి సత్యాడి ధనలక్ష్మి, ఉప సర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, గ్రామ కార్యదర్శి కుమార్ రాజా, పాల్గొన్నారు.

వృద్ధులకు రైలు ఛార్జీల్లో రాయితీ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన వృద్ధుల రైలు ప్రయాణ చార్జీల రాయితీని తిరిగి పునరుద్ధరించాలని పెద్దాపురం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. స్థానిక రామారావు పేటలో అసోసియేషన్ అధ్యక్షులు బళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో పలువురు మాట్లాడుతూ రైలు చార్జీలలో రాయితీలను రద్దు చేయడం వల్ల వద్ధులు ప్రయాణాలు చేయాలంటే ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సానుభూతితో స్పందించి వృద్ధుల ప్రయాణ చార్జీల రాయితీని తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎం.భాస్కర్ రావు,కేవీవి లక్ష్మి,కె సుధాకర్ పాల్గొన్నారు.

సేవలకు ఫలితమే పద్మశ్రీ పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సమాజ సేవలకు గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న కిరణ్ నేత్ర విజ్ఞాన సంస్థ వ్యవ స్థాపకులు సంకురాత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్‌ను అంబేద్కర్ వాది పిల్లి రామారావు సోమవారం కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో మర్యాద పూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో గుడాల కృష్ణ, సీకోటి అప్పలకొండ మాజీ కార్పొరేటర్, పిల్లి జ్యోతి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ, తుమ్మల నూకరాజు రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న నగర ప్రముఖులు

29న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో ఈనెల 29న వేణుగోపాల స్వామి ఆలయం వద్ద అనపర్తి రమాదేవి హస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంతోపాటు, అవసరమైన వారిని ఎంపిక చేసి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పిబిదేవం సీనియర్ ఎంపిటీసీ మలకల సూర్యారావు సోమవారం తెలిపారు. గైనిక్ సమస్యలకు డాక్టర్ ఎం.రమాదేవి, అన్ని రకాల సాధారణ వ్యాధులకు జనరల్ సర్జన్ డాక్టర్ జి కృష్ణారావు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశంను సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇళ్ల నిర్మాణానికి ముందుకు రండి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న లే అవుట్లలో గృహాల నిర్మాణానికి లబ్దిదారులు ముందుకు రావాలని సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వేట్లపాలెంలో సుమారు 161 మంది ఇంకా ఇళ్లు మొదలుపెట్టని లబ్దిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సత్వరమే పనులుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మోసే, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు, వలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న గరిసింగు దొరబాబు

కోటనందూరులో అన్నదానం

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరులో నూకాలమ్మ జాతర సందర్భంగా స్థానిక సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి, ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంపిపి లగుడు శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొరు ప్రోలు రమణమ్మ ,ఎంపిటిసి మల్లవరపు సునీత, వైసిపి నాయకులు గరిసింగు దొరబాబు, కురందాసు రాము. ఉల్లూరి శ్రీనివాస్, కృష్ణ, ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటో ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

లచ్చిపాలెం పరిధిలో జాతీయ రహదారి 216 పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళ ఉపాధ్యాయులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ నుంచి ఆటోలో ఇంజరం హైస్కూల్‌కి వెళుతున్న ఉపాధ్యాయులు ఉన్న ఆటో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి మరో ప్రమాదానికి గురై రోడ్డుపై ఉన్న కరుడు ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లంకే చంద్రావతి, ఉపాధ్యాయులు సుభద్ర, విద్యాలక్ష్మి, నిరంజల గాయాలయ్యాయి. ఉపాధ్యాయిని సుభద్రకు తీవ్ర గాయాలు కాగా చేయి విరిగినట్లు తెలిపింది. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - గండేపల్లి

తాళ్లూరు గ్రామ శివారులోని పాన్ షాప్‌లో మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ షాప్ పై దాడి చేశారు. మద్యం అమ్ముతున్న మార్ని త్రిమూర్తులను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ.3350 విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీన చేసుకుని అతని పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పెద్దాపురం కోర్టుకు తరలించారు. ఎవరైనా అక్రమ మద్యం అమినా, దాబా హోటళ్లలో మంద సిట్టింగులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



విజిలెన్స్ దాడుల్లో సీజ్ చేసిన సిలిండర్లు

విజిలెన్స్ దాడుల్లో 6 సిలిండర్లు సీజ్

ప్రజాశక్తి- ధవళేశ్వరం

విజిలెన్స్ ఎస్‌పి వి.రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం ధవళేశ్వరంలో ఒక క్యాటరింగ్ పాయింట్‌లో నిర్వహించిన దాడుల్లో ఆరు గృహ వినియోగ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇమ్మి క్యాటరింగ్ పాయింట్ యజమాని నేతల ఇమ్మాన్యుయేల్‌పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ వలీ, లోవకుమార్ రెవెన్యూ సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

కాలువలోకి లారీ బోల్తా

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం గ్రామంలో మూడు విగ్రహాల వద్ద ఉన్న పంట కాలువలో గ్రావెల్ లారీ ఆదివారం అర్ధరాత్రి బోల్తా పడింది. ఆ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనుల కోసం గ్రావెల్ తీసుకువచ్చిన లారీ రోడ్డు అంచు దిగిపోయి కాలువలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

వేగంగా అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్పందనలో వచ్చిన ప్రతి అర్జీనీ నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జెసి ఎన్.తేజ్ భరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యాక్రమంలో ఆయన డిఆర్ఒ జి.నరసింహులుతో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యాక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తునూ 24 గంటల్లో ఓపెన్ చేయ్యాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో కూడా అర్జీలను నాణ్యత కలిగిన పరిష్కారం కోసం చర్యలు పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారీతనంతో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు మార్గదర్శక పరిధి దాటి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలన్నారు. సోమవారం ప్రజల నుంచి 113 అర్జీలు స్వీకరించామని జెసి తెలిపారు.



స్టాలిన్‌ను పరామర్శిస్తున్న జక్కంపూడి గణేష్

స్టాలిన్‌కు గణేష్ పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్‌ను వైసిపి యువనేత జక్కంపూడి గణేష్ సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వేమగిరి మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, ఎంపిటిసి ఆకుల సుధాకర్, యడ్ల రాజారమేష్, పధ్వీరాజ్, రాయుడు రాజేష్, రంకిరెడ్డి వీరకష్ణ, సాకా కిరణ్, తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి-పెరవలి

పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని సిడిపిఒ ఎం.శ్రీలక్ష్మి అన్నారు. పెరవలి ఐసిడిసి కార్యాలయంలో సోమవారం పోషణ పక్వాడ కార్యాక్రమలో ఆమె మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, కిశోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత నుంచి దూరం కావచ్చన్నారు. మిల్లెట్స్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ముడి మినుముల వాడకం వల్ల ఎముకులు పటిష్టంగా ఉంటాయని, వీటిలో ఫైబర్, ఐరన్, పొటాషియం బి 3 బి 12 మెండుగా ఉంటుందన్నారు. అనంతరం చిన్నారుల బరువులు ఎత్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సిహెచ్.లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



లేగ దూడల ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎంపిపి రాయుడు సునీత

పశువులకు కృత్రిమ గర్భధారణే మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కృత్రిమ గర్భధారణ పద్ధతులే పశుగణాభివృద్ధికి మేలు చేస్తుందని పశుసంవర్ధక శాఖ ఏడి. బ్రహ్మ వేద తెలిపారు. పోలేకుర్రు పంచాయతీ పరిధిలో పత్తిగొంది పశు వైద్యాధికారి డి. సుధా ఆధ్వర్యంలో జరిగిన లేగ దూడల ప్రదర్శనను ఎంపిపి రాయుడు సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన ఉత్తమ లేగ దూడలను ఎంపిక చేసి ఆయా రైతులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేలు జాతి పశువులు, పెంపకం, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు తెలియజేశారు. కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు కావలసిన రైతులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రదర్శనలో పంపన బుజ్జి అనే రైతుకు చెందిన పుంగనూరు దూడకు మొదటి బహుమతి, వలవల గోవిందుకు చెందిన జెర్సీ దూడకు రెండో బహుమతి, త్రిమూర్తులకు చెందిన ముర్రా జాతి దూడకు మూడో బహుమతి లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, జడ్‌పి మాజీ చైర్మన్ జనార్దన రావు, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, వైస్ ఎంపిపి నాగేంద్రప్రసాద్, ఎంపిటిసి బల్ల సంధ్యారాణి, రాయుడు గంగాధర్, పోలేకుర్రు పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధ, సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో డ్రగ్స్ మాఫియా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారిందనిటిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ముందుగా కీ.శే. వరుపుల రాజా మతి కి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం రాజా సతీమణి సత్యప్రభకు ప్రత్తిపాడు ఇన్చార్జ్ ఇచ్చి నందుకు చంద్రబాబు నాయుడుకి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క ఆంధ్ర లోనే 26 శాతం గంజాయి పట్టు బడటం జగన్ రెడ్డి అవినీతికి పరాకాష్ట అని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం కొండపై డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు.. మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మద్యపానం నిషేధిస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని, దీంతో మధ్యతరగతి కుటుంబాల వారు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, సమావేశంలో, తూము కుమార్, కాకినాడ రూరల్ పార్టీ అధ్యక్షుడు రామదేవు సీతయ్య దొర, చప్పిడి వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల అప్పారావు, అనుకూల శ్రీకాంత్, జిలాని, ఉండవల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శివకుమార్ అన్నారు. బలరామపురంలో సర్పంచ్ దాసరి సన్యాసి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. వివాదాలకు తావు లేకుండా సర్వే చేపట్టి రికార్డులను నమోదు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, గోవింద్ కుమార్ తదితరులు ఉన్నారు.

యానాం వార్తలు



:అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ అశోక్

ప్రజా పనుల శాఖలో అవకతవకలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా పనుల (పిడబ్ల్యుడి) శాఖలో జరుగుతున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. యానాం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధిపనులను పిడబ్ల్యుడి అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కోట్లాది రూపాయిల నిధులను ఖర్చు చేయకుండా వాటిని ఎందుకు తిరిగి వెనుకకు మళ్లిస్తున్నారని పిడబ్ల్యుడి మంత్రి లక్ష్మీనారాయణను ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉన్నాయని వీటి నిర్మాణాలకు తక్షణం నిధులు మంజూరుచేయాలని కోరారు. దీనిపై మంత్రి లక్ష్మీనారాయణ సమాధాన మిస్తూ యానాంకు సంబంధించి 50కి పైగా వివిధ పనులకు నిధులు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారని ఎంఎల్ఎ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నీటిని వృథా చేయొద్దు

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

ప్రపంచ జల దినోత్సవం దశ దిశ ఉత్సవంలో భాగంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పెరుంతలైవార్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం దంగేటి త్రిమూర్తులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవివి రాష్ట్ర నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్సు ప్రచారం చేసే సంస్థ అని, నేడు మనం అనుభవిస్తున్న సౌకర్యాలు, యంత్రాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అన్నీ సైన్సు అందించిన ఫలితాలే అని విద్యార్థులకు వివరించారు. దశ దిశ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 'నీటిని పొదుపు చేయండి' 'నీటిని వృధా చేయవద్దు.. మున్సిపల్ కుళాయి నీటిని పొదుపుగా వాడండి' అని గ్రామ వీధులలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు.

హెచ్ఐవి పై అవగాహన సదస్సు

యానాం ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన సదస్సు కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కె శ్రీనివాస్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులను సమాజంలో ఏ విధంగా భాగస్వామ్యం చేసుకోవాలో,ప్రభుత్వ స్వచ్ఛంద సేవా సంస్థలు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎం కరుణాకర్ ల్, చైల్డ్ లైన్ సిబ్బంది కెదేవి శ్రీదేవి, హెచ్ నూకరత్నం, ఎం.గీత, విజయలక్ష్మి, కె.శాంతకుమారి, పి.మంగాదేవి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



మునిస్వామిని సత్కరిస్తున్న నూతన మున్సిపల్ కమిషనర్ గోయెల్

నూతన మున్సిపల్ కమిషనర్‌గా గోయెల్ బాధ్యతల స్వీకరణ

యానాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా ద్విజ్ గోయెల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ ఆర్ఎఒ మునిస్వామిని కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మున్సిపాల్ ఉద్యోగులు కలిసి కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



సిఎం రంగసామి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

ఫలించిన ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ఉద్యమం

యానాం ప్రజా పనుల శాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేసిన ఉద్యమం ఫలిం చింది. ఈ మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడంతో ఆందోళనలు ఇక్కడితో విరమించారు. సోమవారం జరిగిన పుదుచ్చేరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రంగస్వామి ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు ప్రకటించిన రూ.15వేల నుండి రూ.18 వేల జీతం పెంచుతు న్నట్లు ప్రకటించారు. ఉద్యోగులు సీఎం రంగస్వామికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామం నుంచి పాలంగి వరకూ నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను వైసిపి మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు సోమవారం పరిశీలించారు. గోతులు, గుంతల మయమై ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులను ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు మంజూరు చేశారని ఆయన తెలిపారు. పనులను నాణ్యతతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎంఎల్ఎ ఆదేశించారని రాజు తెలిపారు. ఈ తారు రోడ్డు పనులు రెండు రోజుల్లో పూర్తి చేస్తామని, అనంతరం చివటం గ్రామంలో సిసి రోడ్డును రెండు నెలల్లో పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ డిఇ మణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, వైసిపి నాయకులు దాసరి మునిరాజు, గోడి శ్రీనివాస్, అరిగెల రాధాకృష్ణ, చిటికెన ముత్యాలరావు, జి.చినవెంకన్న, వీరమల్లు మురళీకృష్ణ, పి.శ్రీనివాస్, మాచవరపు వెంకట హరికష్ణ ఉన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు



జెసిని అభినందిస్తున్న అధికారులు

జెసి తేజ్ భరత్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ముస్సోరిలో ఇటీవల శిక్షణ అనంతరం విధుల్లో చేరిన జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్‌ను సోమవారం జిల్లా అధికారులు అభినందించారు. శిక్షణ అనంతరం నిర్వహించే పోటీ పరీక్షల్లో 139 మంది పాల్గొనగా వారిలో జెసి తేజ్ భరత్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. బృంద విభాగంలో సభ్యునిగా 'భారత దర్శనం' అంశంపై ప్రెజెంటేషన్‌లోనూ జెసి ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయనను అభినందించిన వారిలో డిఆర్ఒ జి.నరసింహులు, టూరిజం ఆర్ఎం వి.స్వామినాయుడు, డిసిహెచ్ఒ డాక్టర్ సనత్ కుమారి, సిపిఒ కె.ప్రకాశరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్‌జిటి సత్యగోవిందం, పిఆర్ ఎస్ఇ ఎస్‌బివి. ప్రసాద్, డ్వామా పీడీ జిఎస్.రామగోపాల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె.విజయకుమారి, డిఇఒ అబ్రహాం తదితరులు ఉన్నారు.

'వంగపండు' కుటుంబానికి 'గోరంట్ల' పరామర్శ

కడియం : పితృ వియోగంతో బాధపడుతున్న కడియం సీనియర్ జర్నలిస్టు వంగపండు వీరభద్రరావు సోదరులను సోమవారం రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరామర్శించారు. ఈ సందర్భంగా రామకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, మత్సేటి ప్రసాద్ ఉన్నారు.

పేద విద్యార్థికి మానవత సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం మానవతా సంస్థ వారు కృష్ణంపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని కడలి నాగశ్రీకి చదువు కోసం రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కేసిరాజు సీతారామయ్య, కేసిరాజు రాజకుమార్, మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ, వైస్ చైర్మన్ పప్పు వెంకట రామారావు, యలమాటి సత్యనారాయణ, ఆచంట రాంబాబు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్, చందన తదితరులు

విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రముఖులు

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెంలో నిర్మించిన భువనేశ్వరీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో సోమవారం పలువురు ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి, మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, జనసేన నేత కందుల దుర్గేష్, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, గిరజాల బాబుఐ, సర్పంచ్ అన్నందేవుల చంటి పాల్గొన్నారు.

నేడు 104 వాహన ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్తగా మంజూరైన 104 సంచార వైద్య వాహనాన్ని మంగళవారం దీపిక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ప్రారంభిస్తారని వైద్యాధికారి ఎహెచ్.విజయకుమార్, ఎ.సత్యకృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఆయన కోరారు.

నడకదారి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించండి

డయల్ యువర్ ఇఒకు పలువురి వినతి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం కొండపైకి మెట్ల మార్గం ద్వారా వెళ్లే యాత్రికులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని సోమవారం కొండపైన డయల్ యువర్ ఇఒ నిర్వహించిన కార్యక్రమంలో అన్నవరానికి చెందిన డి మురళి సూచించారు. బైపాస్‌లో ఉన్న సత్యదేవుని నమూనా ఆలయం వద్ద మెయిన్ రోడ్‌లో తొలి పావంచా వద్ద ఉన్న బాత్ రూములు అపరిశుభ్రంగా ఉన్నాయని దుర్గంధం వస్తోందని విశాఖపట్నం చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు వన దుర్గ ఆలయంలో సేవా టిక్కెట్లు తీసుకున్న భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రసాదం అందడం లేదని తునికి చెందిన ఒకరు ఫిర్యాదు చేశారు. బైపాస్ నమోనా ఆలయం వద్ద పండ్ల దుకాణం వేలం నిర్వ హించాలని, దేవస్థానం అనంత లక్ష్మి సత్రం వద్ద కబ్జా స్థలాన్ని ఖాళీ చేయించి దేవస్థానం షాప్ లు కట్టిస్తే ఆదాయం వస్తుందని, రహదారి విస్తరణ పెరుగుతుందని స్థానికుడు ఈర్లు శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా ఈవో ఆజాద్ మాట్లాడుతూ భక్తులు అందించిన పలు సలహాల మేరకు సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.



డయల్ యువర్ ఇఒలో సమస్యలు వింటున్న చంద్రశేఖర్ ఆజాద్